KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :107 | సోమవారం 17 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-




# కాళేశ్వరం కాదు... కూలేశ్వరం

- కేసీఆర్ జాతిపిత కాదు
- తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ విఫలమయ్యారు
- కేసీఆర్, హరీష్ రావులకు ప్రజా చర్చకు సవాల్
- కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేశాడు, ప్రజలకీ దీనికి నష్టమే
- స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఏడు ఆర్టీసీ బస్సులు అందజేత

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి స్టాల్స్ ను సీఎం పరిశీలించారు. స్వయం సహాయక సంఘాలకు ఏడు ఆర్టీసీ బస్సులను అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోనే శివునిపల్లెలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

'కేసీఆర్ జాతిపిత అని హరీష్ రావు అంటున్నారు. ఈ జాతిపిత మందు వాసన లేనిదే నిద్ర లేవడు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు కేసీఆర్ తీరు ఉంది. నోరు తెరిస్తే అన్ని అబద్ధాలు చెప్పి, తెలంగాణను దోచుకున్న వ్యక్తి జాతిపిత ఎలా అవుతాడు. త్యాగం చేసినోళ్ళకి, తాగుబోతులకి తేడా లేదా..? చెట్టు లాగా పెరిగిన హరీష్ రావు కు ఎవరు జాతిపిత అనేది తెలియాలి. తెలంగాణ రాష్టానికి అసలైన జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సర్, కొండా లక్ష్మణ్ బాపూజీ అవుతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

2 లో

# గ్రూప్-1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి..

## ఎమ్మెల్సీ కవిత డిమాండ్


2 లో

గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్-1, 2, 3 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రతినిధులు ఆదివారం నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు.

# దోచుకున్న డబ్బుతో మా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారు


2 లో

గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయిలు దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దోచుకున్న డబ్బుతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టలాని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనల్లో భాగంగా సీఎం రేవంత్ తో సహా కాంగ్రెస్ నేతలు వరంగల్ పర్యటనలో ఉన్నారు. దీనిలో భాగంగా పొంగులేటి శ్రీనివాస్.. బీఆర్ఎస్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధించారు.

# కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషి రేవంత్: హరీశ్‌రావు

సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని హరీశ్‌రావు సూచించారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

ఇంకా రేవంత్ రెడ్డి భాష గురించి మాట్లాడారు. ఆ బూతులు వినడానికే ఒళ్లు జలదరిస్తోంది. ఈ రాష్ట్రంలో తానే పెద్ద నీతిమంతుడిలా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి. ఈ రకంగా మాట్లాడితే మంచిదేనా అని అంటున్నారు. ఈ బూతులకు ఆద్యుడెవరు..? నువ్వు కాదా..? జర్నలిస్టులను పట్టుకుని బట్టలిప్పుదీసి రోడ్డుమీద కొడుతాం అని సంస్కారహీనంగా మాట్లాడినవ్. రేవంత్ రెడ్డి భాష జుగుప్సాకరంగా ఉంది. ఆ బూతులు వింటే పిల్లలు చెడిపోతున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.


2 లో

# జనసేనను

## మతసేనగా మార్చారు.. పవన్ కళ్యాణ్‌పై షర్మిల తీవ్ర విమర్శలు


2 లో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..


## సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ప్రైవేటైజేషనేనా?: కేటీఆర్


2 లో

సింగరేణిలో అత్యంత కీలక పోస్టులను ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించడంపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చెప్పిందే నిజమవుతున్నదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని చెప్పారు. దేశంలోనే వందేండ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలేనని తెలిపారు.

## నేటిమాట

“పనికి శ్రమ పెట్టినప్పుడు ఫలితాలు మారుతాయి. -



డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలామ్

# ఓటమి భయంతోనే

## తమిళనాడులో కొత్త డ్రామా: కిషన్‌రెడ్డి


2 లో

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్, త్రిభాష విధానంపై రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.

# పొట్టిశ్రీరాములు పేరు మార్పు..

## సీఎం రేవంత్ పై ఆర్యవైశ్యుల ఆగ్రహం

హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పును ఆర్యవైశ్యులు వ్యతిరేకిస్తున్నారు. విశ్వవిద్యాలయానికి ఆయన పేరునే కొనసాగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.


2 లో

పేరు మార్పుపై రేవంత్ రెడ్డిపై ఆర్యవైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. దేశభక్తుడైన అమరజీవి పొట్టిశ్రీరాములును కాంగ్రెస్ అవమానిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశస్వాతంత్ర్యం కోసం హరిజన గిరిజన హక్కుల కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం తన ప్రాణాలను అర్పించిన పొట్టిశ్రీరాములును ఆంధ్రాకు చెందిన వ్యక్తిగా పరిగణించడం సరైందికాదని మండిపడ్డారు.

# సినిమాల్లోకి ఎంట్రీ..

## జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



2 లో

గత మూడు నెలల క్రితం డైరెక్టర్ రామానుజం తనకు చూపిన ఫోటో చూసి కనెక్ట్ అయ్యానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. 2013 నుంచి తనలాంటి వ్యక్తి కోసం చూస్తున్నానని.. టైం ఇస్తారా అని డైరెక్టర్ అడగగానే... టైం ఇవ్వలేనేమోననుకున్నా.. కానీ ఆ తర్వాత డైరెక్టర్ చూపెట్టిన ఫోటో చూసి ఇది కచ్చితంగా చేయాలని డిసైడ్ అయ్యా” అని జగ్గారెడ్డి చెప్పారు.

# కాళేశ్వరం కాదు కూలేశ్వరం

మొదటి పేజీ తరువాయి

'స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలి. వరంగల్ ఎయిర్ పోర్టు సాధించి మీ ముందు నిలబడ్డాను. రేపో, ఎల్లుండో జరిగే ఎన్నికల కోసం ఈ సభ నిర్వహించడం లేదు. మన ఆర్థిక పరిస్థితి ప్రజలందరకీ తెలియజేయాలి. కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పులు చేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తున్నాం. రైతు రుణమాఫీ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశారు. అంచనాల మేరకు రాష్ట్రానికి ఆదాయం రావడం లేదు. వరంగల్ కు రైల్వే డివిజన్ తెచ్చే బాధ్యత ఎంపీ కావ్య తీసుకుంటారు. కడియం కావ్య ఎయిర్ పోర్ట్, రైల్వే కోచ్ తీసుకొచ్చారు' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

'కేసీఆర్ రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం నిర్మించారు. నిర్మించిన మూడేళ్లకే కాళేశ్వరం కూలిపోయింది. అది కాళేశ్వరం కాదు కూలేశ్వరం. ప్రాజెక్టులపై దమ్ముంటే హరీష్ రావు చర్చకు రావాలి. కేసీఆర్, హరీష్ రావు ఇద్దరు రండి తేల్చుకుందాం. ఏ టైం అయినా.. ఏ ప్రాజెక్ట్ దగ్గరైనా చర్చకు రెడీ. కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేసి ఏం చేశారు..?మా ప్రాజెక్టులే తెలంగాణను సస్యశ్యామలం చేస్తున్నాయి. పిల్ల కాకులకు ఏం తెలుసు ఉండేలు దెబ్బ. కాంగ్రెస్ వచ్చాకే వరంగల్ కు అన్ని సౌకర్యాలు వచ్చాయి' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

'ఉద్యోగానికి రాకుండా జీతభత్యాలు తీసుకునే వెసులుబాటు ఎక్కడైనా ఉందా..? కేసీఆర్ కు 58 లక్షల జీతం.. వందలాది పోలీసులు పహారా ఎందుకు..? నిత్యం జీతం తీసుకునేది ఫాంహౌజ్ లో పడుకోవడానికేనా కేసీఆర్..? మీ అనుభవం తెలంగాణ ప్రజలకు ఉపయోగించరా కేసీఆర్..? మీరు, మీ కొడుకు, మీ అల్లుడు అంతా ఫాంహౌజ్ లు కట్టుకున్నారు. కేసీఆర్ కుటుంబమంతా లక్ష కోట్లు సంపాదించుకున్నారు. ఆ సంపాదన సీక్రెట్ ఏంటో తెలంగాణ ప్రజలకు కూడా చెప్పండి. కనీసం నెలకు లక్ష సంపాదించే నైపుణ్యం యువతకు నేర్పించండి. కేసీఆర్ రాష్ట్రంలో 1,81,000 కోట్లు సాగునీటికి ఖర్చు పెట్టారు' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఓటమి భయంతోనే తమిళనాడులో కొత్త డ్రామా: కిషన్‌రెడ్డి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్, త్రిభాష విధానంపై రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని డీఎంకే వితండవాదం చేస్తోంది. డీలిమిటేషన్, జాతీయ విద్యావిధానంపై దివాలాకోరుతనంతో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. 2026 తమిళనాడు ఎన్నికల్లో ఓటమి నుంచి తప్పించుకోవడానికి డీఎంకే తప్పుడు ప్రచారం చేస్తోంది. దీన్ని బూచిగా చూపించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో లిక్కర్ సరఫరాలో కుంభకోణం తెరపైకి వచ్చింది. డీఎంకే నేతలు కోట్ల రూపాయలు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. లిక్కర్ స్కాం దృష్టి మళ్లించడానికే డీఎంకే.. దక్షిణాదికి అన్యాయం అనే వాదనను లేవనెత్తింది. త్రిభాషా విధానం బ్రిటిష్ కాలం నుంచే అనేక సంవత్సరాలుగా అమలు జరుగుతోంది. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగా ఓటమి భయంతో స్టాలిన్ బురద జల్లుతున్నారు అని వ్యాఖ్యలు చేశారు.

# పొట్టిశ్రీరాములు పేరు మార్పు..సీఎం రేవంత్ పై ఆర్యవైశ్యుల ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం పేరు, కాసు బ్రహ్మానందారెడ్డి పార్కు పేరు, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేరు మార్చే దమ్ము సీఎం రేవంత్ కు ఉందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరుమార్పు విషయంలో రాజకీయ పార్టీల మద్దతు కోరుతామని ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు ప్రకటించారు.

పేరు మార్పు సరికాదు– –బండి సంజయ్

పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడని ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు. అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందన్నారు. సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముందని, తెలుగు భాష ఉన్నతికి క్రుషి చేశారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదన్నారు.

కానీ పొట్టి శ్రీరాములు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారన్నారు. సీఎం తీరు దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతోపాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. పొట్టి శ్రీరాములంటే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదని,గొప్ప దేశభక్తుడన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడని, మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. మహాత్మాగాంధీజీ ఇష్టమైన వ్యక్తి. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడన్నారు. సత్యాగ్రహ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించాడని, హరిజనోద్యమం కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడన్నారు. మహనీయులను కాంగ్రెస్ పార్టీకి అవమానించడం అలవాటుగా మారిందన్నారు

# అసెంబ్లీలో ప్రజల గురించి కేసీఆర్ ఒక్క మాటా మాట్లాడలేదు: పొంగులేటి



గత సీఎం రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని, కేసీఆర్ కుటుంబం దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి తమ ఖాతాల్లో వేసుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించిన 'ప్రజాపాలన' బహిరంగసభలో ఆయన మంత్రి మాట్లాడారు.

"ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు. కేసీఆర్ గత 15 నెలల్లో కేవలం రెండుసార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. ప్రతిపక్ష నేతగా ప్రజల గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. భారాస ఎమ్మెల్యే ఒకరు ఎస్సీ వర్గానికి చెందిన సభాపతి పట్ల సభలోనే అమర్యాదగా ప్రవర్తించారు. సభలో నిజాలు వినాల్సి వస్తుందని కేటీఆర్, హరీశ్‌రావు వాకౌట్ చేసి వెళ్లిపోతారు. మంచిని అభినందించకపోయినా.. అభివృద్ధిని మాత్రం అడ్డుకోవద్దు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చినా ఇంకా భారాస నేతలు పగటికలలు కంటున్నారు.

అపార అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి సభలో సూచనలు ఎందుకు చేయట్లేదు. ఏదైనా చెడు జరిగిన చోట విపక్ష నేతలు వెళ్లి డ్యాన్స్ చేస్తూ ఆనందం పొందుతున్నారు. పదేళ్లలో వరంగల్ ఎయిర్‌పోర్టుకు అనుమతి సాధించని నేతలు ఇవాళ గొప్పలు చెప్పుకుంటున్నారు. మూడేళ్లకే కూలిపోయిన కాళేశ్వరాన్ని నిర్మించి ఏదో వింత అని గొప్పలు చెప్పుకున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు ఎండిపోతున్నాయని మళ్లీ వాళ్లే నాటకం ఆడుతున్నారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను ఏపీకి వదిలిపెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారు"అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు.

# రేవంత్ రెడ్డి అసలు నువ్వు మనిషవా..? పశువువా..

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి నీ భార్యాబిడ్డలే మనషులా..? ఎదుటి వారికి భార్యాబిడ్డలు, అక్కాచెల్లెళ్లు, కుటుంబ సభ్యులు ఉండరా..? నీ దాకావస్తే కానీ నొప్పి తెల్వదా..? గతంలో కేసీఆర్‌ను పట్టుకుని కాల్చి పారేయాలని మాట్లాడినవ్. ప్రగతి భవన్‌ను పేల్చేయాలని మాట్లాడినవ్. నీ బూతులు నా నోటితో చెప్పలేను. ఆ బూతులు మాట్లాడితే నా నాలుక ఖరాబ్ అయితది. గతంలో పచ్చి బూతులు మాట్లాడిన నువ్వు.. నిన్ననేమో అట్ల అంటర.. ఇట్ల అంటర అని నీతులు మాట్లాడుతున్నవ్. బాడీ షేమింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్ నువ్వు కదా..? కేటీఆర్ కుమారుడిని పట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడినవ్ కదా..? నా ఎత్తు పొడవు గురించి కూడా అడ్డమైన కూతలు కూసినవ్ కదా..? అసలు బాడీ షేమింగ్‌కు రాజకీయాల్లో అవసరం ఉంటదా..? ఏం మాట్లాడుతున్నావో నీకు తెలుస్తుందా..? అసలు నువ్వు మనిషవా..? పశువువా..? అన్నం తినేటోడు అయితే ఇట్ల మాట్లాడడు. రాజకీయాలను కలుషితం చేసింది నువ్వు. వంద ఎలుకలను తిన్న పిల్లి.. నేను శాఖహారిని అన్నట్టు బూతులకు బ్రాండ్ అంబాసిడర్ నువ్వు.. ఇవాళ నీతి సూత్రాలు వల్లిస్తే ఎట్ల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

## సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ప్రైవేటైజేషనేనా?: కేటీఆర్

సింగరేణిలో అత్యంత కీలక పోస్టులను ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించడంపట్ల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ చెప్పిందే నిజమవుతున్నదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్లులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని చెప్పారు. దేశంలోనే వందేండ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలేనని తెలిపారు. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని చెప్పారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామన్నారు.

సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలు..

సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలు ఒక్కొక్కటీ బట్టబయలు అవుతున్నాయా? దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయా? ఇప్పటికే రెండు బ్లాక్‌ల గనులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన పాలకులు, తాజాగా ప్రైవేటీకరణలో భాగంగా మలి అడుగులు వేశారా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. అత్యంత కీలకమైన సెక్యూరిటీ (రక్షణ విభాగం), వైద్య విభాగాల్లోని ఇద్దరు ఉన్నతాధికారులను ప్రైవేటు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడానికి తాజాగా యాజమాన్యం జారీచేసిన నోటిఫికేషనే ఆ అనుమానాలకు తావిస్తున్నది. సింగరేణి ప్రైవేటీకరణలో భాగంగా ఇప్పటికే కేంద్రం గనులకు వేలం వేస్తున్నది.

సింగరేణికి చెందిన రెండు బ్లాక్‌లను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టింది. కేంద్రం తీసుకున్న ఇలాంటి చర్యలను రాష్ట్ర సర్కార్ ఏనాడూ పెద్దగా వ్యతిరేకించలేదు. ప్రస్తుతం అత్యంత కీలక విభాగాల్లోని అత్యున్నత పోస్టుల్లో ప్రైవేటు వ్యక్తులను తీసుకునేందకు చేపట్టిన చర్యలపై కార్మిక వర్గాలు మండిపడుతున్నాయి. ఇటీవల సింగరేణిలో జరుగుతున్న పలు పరిణామాలను లోతుగా గమనిస్తే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కీలక పోస్టులకు కాంట్రాక్టు పద్ధతా?

సింగరేణి సంస్థలో అత్యంత కీలకమైన సెక్యూరిటీ (రక్షణ విభాగం) వింగ్‌కు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, మెడికల్ (వైద్య విభాగం) వింగ్‌కు చీఫ్ మెడికల్ సర్వీసెస్ ఆఫీసర్ పోస్టులను ప్రైవేటు కాంటాక్టు పద్ధతిలో నియమించేందుకు సింగరేణి సంస్థ తాజాగా నోటిఫికేషన్ జారీచేసింది. ఈ రెండు పోస్టులకు ఈ నెల 10 నుంచి 24 వరకు దరఖాస్తులకు గడు వు ఇచ్చింది. 63 ఏండ్లలోపు వయసు కలిగిన రిటైర్డ్ అధికారులు అర్హులని, నెలకు రూ.2 లక్ష ల చొప్పున జీతభత్యాలు ఉంటాయని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పోలీస్ శాఖలో డీఎస్పీ ఆపై స్థాయిలో రిటైర్డ్ అయిన వారికి రక్షణ విభాగంలో, మెడికల్ విభాగంలో రైల్వే ఇతర ప్రభుత్వరంగ దవాఖానలలో 10 నుంచి 15 ఏండ్ల అనుభవం కలిగిన రిటైర్డ్ అధికారులకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నది. ప్రస్తుతం రక్షణ విభాగానికి సెక్యూరిటీ చీఫ్‌గా జీఎం వ్యవహరిస్తున్నారు. వైద్య విభాగానికి సీఎంవో ఉన్నతాధికారిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ వ్యవహరిస్తున్నారు. కొత్తగా తీసుకునే వారిని ప్రస్తు తం ఉన్నతాధికారుల స్థానంలో నియమిస్తా రా? లేదా అదనపు బాధ్యతలు అప్పగిస్తారా? లేకుంటే ఈ రెండు వింగ్‌లను వీరి పరిధిలోకి తీసుకెళ్తారా? లేక యథావిధిగా కొనసాగిస్తా రా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రక్షణ విభాగంలో అవినీతికి ఆస్కారం?

అత్యంత కీలకమైన విభాగాల్లో సింగరేణి సంస్థ కాంట్రాక్టు పద్ధతిలో ఉన్నతాధికారులను నియమించేందుకు తీసుకున్న నిర్ణయంపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. సింగరేణి సంస్థలో 11 భూఉపరితల ఓపెన్ కాస్ట్ గనులు, 22 భూగర్భ గనులు పనిచేస్తున్నా యి. వీటికి తోడుగా అనేక విభాగాలు ఉన్నా యి. వీటన్నింటిలో బొగ్గు స్క్రాప్ ఇతర సామగ్రిని దొంగతనానికి గురికాకుండా ప్రస్తుతం సింగరేణి సెక్యూరిటీ అండ్ ప్రొటెక్షన్ కార్ప్స్ (ఎస్‌అండ్‌పీసీ) విభాగం పనిచేస్తున్నది. ఈ విభాగంలో ప్రైవేటు ఉన్నతాధికారి ప్రవేశించి వారిపై ఆధిపత్యం కొనసాగిస్తే వర్గపోరు తప్పదని హెచ్చరిస్తున్నారు. వీరివల్ల అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్న చర్చ కూడా కార్మిక వర్గాల్లో నెలకొన్నది.

మెడికల్ అన్‌ఫిట్‌లో తలదూర్చే అవకాశం?

సింగరేణి సంస్థ వైద్య విభాగంలో ఇప్పటికే పలు అన్‌ఫిట్ కేసుల్లో భారీగా డబ్బు చేతులు మారుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. మరో ఉన్నతాధికారిని కాంట్రాక్ట్ పద్ధతిలో ని యమిస్తే ఆయనకు ఉన్న విశేష అధికారాలతో మెడికల్ అన్‌ఫిట్ దందాలో తలదూర్చే అవకాశం ఉంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. కోట్ల రూపాయలకు అవినీతికి ఆస్కారం ఉంటుందనే విమర్శలు వస్తున్నాయి. ఉన్న ఆ రెండు విభాగాలను పటిష్ఠం చేయడానికి బదులు, కాంట్రాక్టు ఉద్యోగాల పేరిట ప్రైవేటీకరణ చర్యలకు దిగుతున్నట్టు కార్మికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిణామాలను పరిశీలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా సింగరేణిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి అడుగులు వేస్తున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీకట్టిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తెలిపారు. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న ముఖ్యమంత్రి, నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కును కాపాడాతామని అభయహస్తం మేనిఫెస్టోలోని మొదటి పేజీ, మొదటి లైన్ లోనే ఇచ్చిన హామీ ఏమైందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు.

ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదని అల్టిమేటం జారీచేయడం ఇందిరమ్మ రాజ్యంలోని ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తోందని వెల్లడించారు. విద్యార్థులు తినే భోజనంలో ఇటీవల పురుగులే కాకుండా ఏకంగా బ్లేడ్లు కూడా దర్శనమిచ్చిన సంఘటన సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. అలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాల్సింది పోయి విద్యార్థులను అణచివేయాలని చూడటం అన్యాయమని చెప్పారు. నిర్బంధ పాలనతో విశ్వవిద్యాలయం విద్యార్థుల గొంతునొక్కే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులపట్ల కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఇప్పటికైనా మార్చుకోకపోతే నియంత పాలనకు గుణపాఠం తప్పదన్నారు.

# గ్రూప్-1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్

గ్రూప్–1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్–1, 2, 3 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రతినిధులు ఆదివారం నాడు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనిత్తాలని వారు విజ్ఞప్తి చేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్ కి ఒక హాల్ టికెట్ నంబరు, మెయిన్స్ కి మరొక హాల్ టికెట్ నంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. అదే విధంగా, ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13 వేల మందిని ఇన్‌వ్యాలిడ్‌గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డా. ఎల్చాల దత్తాత్రేయ, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్, మంథని మధు, కేయూ నుండి శరత్ గౌడ్, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'దోచుకున్న డబ్బుతో మా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారు'

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయిలు దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దోచుకున్న డబ్బుతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టలాని బీఆర్‌ఎస్ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనల్లో భాగంగా సీఎం రేవంత్ తో సహా కాంగ్రెస్ నేతలు వరంగల్ పర్యటనలో ఉన్నారు. దీనిలో భాగంగా పొంగులేటి శ్రీనివాస్.. బీఆర్‌ఎస్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధించారు.

'కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్ లో ఉన్నారని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. రెండు సార్లు ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన బుద్ధి రావట్లేదు.రాష్ట్ర విభజన జరిగిన నాడు తెలంగాణ ధనిక రాష్ట్రం. నిజాలు బయటపడతాయని కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడడు. బీఆర్‌ఎస్ శాసన సభ్యులు ఆహంకార పూరితంగా మాట్లాడుతున్నారు. అసెంబ్లీ బయట బావ, బామ్మర్ధులు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలు ఎందుతున్నాయంటే దానికి కారకులు గత పాలకులే' అని ధ్వజమెత్తారు పొంగులేటి

కాంగ్రెస్ అంటేనే సంక్షేమం.. సామాజిక న్యాయం

అసలు కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమన్నారు మంత్రి సీతక్క. ఇంటింటికి ఒక్క ఉద్యోగం అని రంగుల ప్రపంచం కేసీఆర్ చూపించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్12 నెలల్లోనే 57 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఉద్యోగాలు ఇస్తుంటే కళ్లల్లో ప్రతిపక్షాలు నిప్పులు పోసుకుంటున్నాయన్నారు. సంవత్సరంలో రూ. 23, 600 కోట్లు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ఇచ్చాం. పరీక్షలు రాయకుండానే పేపర్లు లీకైన చరిత్ర బీఆర్‌ఎస్ ది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కడియం శ్రీహరి ఆధ్వర్యంలో స్టేసన్ ఘనపూర్ అభివ1ద్ధిలో అగ్రగామి అని సీతక్క స్పష్టం చేశారు.

# జనసేనను మతసేనగా మార్చారు.. పవన్ కల్యాణ్‌పై షర్మిల తీవ్ర విమర్శలు

జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. మొన్న జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె తీవ్రంగా స్పందించారు.

పవన్, చెగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్లు వదిలేశారని.. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నట్టు కనిపిస్తోందని చెప్పారు. జనసేన పార్టీని ఆంధ్ర మత సేన పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని ఎద్దేవా చేశారు. పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నారని వైఎస్ షర్మిల చెప్పుకొచ్చారు.

జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణమని వైఎస్ షర్మిల అన్నారు. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా పవన్ కల్యాణ్ వైఖరి ఉండటం విచారకరమని అన్నారు. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి.. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీగా ఖండిస్తున్నానని చెప్పుకొచ్చారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికైనా మేల్కోవాలని.. బీజేపీ మైకం నుంచి బయట పడాలని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

# సినిమాల్లోకి ఎంట్రీ.. జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

గత మూడు నెలల క్రితం డైరెక్టర్ రామానుజం తనకు చూపిన ఫోటో చూసి కనెక్ట్ అయ్యానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. 2013 నుంచి తనలాంటి వ్యక్తి కోసం చూస్తున్నానని.. టైం ఇస్తారా అని డైరెక్టర్ అడగగానే... టైం ఇవ్వలేనేమోననుకున్నా.. కానీ ఆ తర్వాత డైరెక్టర్ చూపెట్టిన ఫోటో చూసి ఇది కచ్చితంగా చేయాలని డిసైడ్ అయ్యా" అని జగ్గారెడ్డి చెప్పారు.

"ఏ వార్ ఆఫ్ లవ్' క్యాప్షన్‌ను డైరెక్టర్ ముందే రాసుకున్నారు. నా కథకు, లవ్‌కు సంబంధం లేదు. కథ చెప్పే క్రమంలో స్టార్టింట్ అంతా డైరెక్టర్ చెప్పారు.. మిగతా అంతా నా లైఫ్‌లో జరిగిన కొన్ని విషయాలు చెప్పా. కొన్ని విషయాలలో డైరెక్టర్ కన్విన్స్ అయ్యారు. నేను సినిమాల్లోకి వెళ్లడానికి ఢిల్లీ టూర్ పనికొచ్చింది. నా రాజకీయానికి సంబంధం లేదు. నేను రాజకీయాల్లో ఉన్నా.. సినిమా ద్వారా కొత్త గా రాజకీయాల్లో అడ్వాంటేజ్ తీసుకునేదేమీలేదు' అని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు.

విద్యార్థి నేతగా, కౌన్సిలర్‌గా రోల్ ఉంటుంది. మున్సిపల్ ఛైర్మన్ ఎలా అయ్యాననేది ఇందులో చూపిస్తాం. లవ్, ఫ్యాక్షన్, ఎమోషన్ , పొలిటికల్‌గా సినిమా ఉంటుంది. ఢిల్లీ టూర్ నన్ను పూర్తి గా మార్చేసింది.. దీని పరిణామాలు ఎటు పోతాయో నాకు తెలియదు. సంగారెడ్డి అభివృద్ధిపై ఫోకస్ చేస్తూనే సినిమాపై దృష్టి పెడతా. మా ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ఎక్కువ నిధులు సంగారెడ్డి తీసుకుపోయేందుకు ప్రయత్నం చేస్తా.. స్టేట్ పార్టీలో ఇప్పుడు నా అవసరం లేదు. ఉగాదికి నా సినిమా షూటింగ్ ప్రారంభమవుతుంది. సంగారెడ్డికి చెందిన మొగిలయ్య 18 ఏళ్ల క్రితం రాసిన పాటను విడుదల చేస్తాం" అని జగ్గారెడ్డి తెలిపారు.

## ఖమ్మం లోని శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో ఎం.పీ వద్దిరాజు.



ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్ ): 10వ డివిజన్, చైతన్యనగర్, ఎన్టీఆర్ బైపాస్ రోడ్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి విఘ్నేశ్వరస్వామి, నాగరాజస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, మాలికాపురతమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభము, పదునెట్టాంబడి ప్రాణప్రతిష్ఠ మరియు మహాకుంబాభిషేక మహోత్సవానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేద పండితులు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## పలు బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగిలేటి.



ఇల్లందు,16 మార్చి (క్రాంతిన్యూస్): ఇల్లందు మండలం బోయితండా, రొంపేడు, కోటిలింగాల గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



ఈ కార్యక్రమాల్లో ఎం.పీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చెర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శీనన్న కారు లో సెల్ఫ్ షి"కారు"



ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్): మంత్రి పొంగులేటి శీనన్న ఖమ్మంలో కారు లో షి"కారు" చేశారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతనంగా కొనుగోలు చేసిన ఫార్చ్యూనర్ కారును ఆదివారం ఉదయం పొంగులేటి ఆవిష్కరించారు. అనంతరం, ఆ కారును స్టార్ట్ చేసిన మంత్రి సరదాగా నడుపుతూక్యాంప్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు వచ్చారు. పొంగులేటిని అనుసరిస్తూ ఆయన కాన్వాయ్ వెనకనే వచ్చింది. కారు దిగాక పాయంకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి తన కాన్వాయ్ లో ఇల్లందు పర్యటనకు బయలుదేరి వెళ్ళారు.





## రెండు తలల పాము ఫారెస్ట్ అధికారులకు అప్పగింత




నార్సింగి,16 మార్చి (క్రాంతిన్యూస్): నర్సింగ్ మండలం నర్సంపల్లి గ్రామంలో రెండు తలల పాము హల్ చల్ చేసింది. అదే గ్రామానికి చెందిన వెటర్నరీ గోపాలమిత్ర ఫజల్ చాకచక్యంగా రెండు తలల పామును పట్టుకొని వల్లూరు బీట్ ఆఫీసర్ రమాలీలకు అందజేశారు. ఇలాంటి రెండు తలల పాము అరుదుగా కనిపిస్తాయని తెలిపారు. కొద్ది రోజులుగా డబుల్ ఇంజన్ పాము కొన్ని లక్షలు ఇస్తాం అని సోషల్ మీడియా లో పుకార్లు షికార్లు చేశాయి. తీరా చూస్తే పామును పట్టుకొని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

సంగెం, 16 మార్చి (క్రాంతిన్యూస్): వరంగల్ జిల్లా సంగెం మండలం జాటోతు తండా గ్రామానికి చెందిన జాటోతు రమ – బాసునాయక్ దంపతుల కుమారుడు నజీర్ నాయక్ – మౌనిక రిసెప్షన్ లో అదే విధంగా వెంకటాపురం గ్రామానికి చెందిన న్యాల సుమలత – ప్రసాద్ దంపతుల కుమార్తె భారతి – నగేష్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వదించారు. అనంతరం వధూవరులకు చల్లా కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగం అంటే విలువలేదు, గవర్నర్ అంటే గౌరవం లేదు

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా.





హనుమకొండ 16 మార్చి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రజలు పక్కనబెట్టిన పద్ధతుల్లో మార్పు రాకుంటే ఎలా దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి,వాక్యాలు వ్యతిరేకించాల్సిన కేటీఆర్,

హరీష్ సమర్థించడంలో అర్థం ఎంటి అసెంబ్లీ చైర్ పర్సన్ దళిత ప్రజా ప్రతినిధుల బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అహంకారపు మాటలు సమర్థిస్తున్నారా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసిన ఎమ్మెల్యే నాయిని. కేటిఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు.అసెంబ్లీలో స్పీకర్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వాక్యాలను సమర్పిస్తున్న కేటిఆర్, హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం రోజున టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని,కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి కేటిఆర్,జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడంలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు. వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

అసెంబ్లీలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని ప్రశ్నించారు.కెసిఆర్,కేటిఆర్ మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల, బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు.జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్, హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల.

ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్):ఈరోజు 1 వ డివిజన్ కైకొండాయిగూడెం నందు జరిగిన మాలోత్ మంగ్య, పూర్ణిమ లా కుమార్తె వదువు కావ్య, వరుడు వినోద్ కుమార్ వివాహ వేడుకకు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, మరియు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



సంగెం, 16 మార్చి (క్రాంతిన్యూస్): సంగెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి మాట్లాడుతూ దళిత సభాపతి పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశామని, ఇప్పటికైనా అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హుందాతనంగా మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ అచ్చ నాగరాజు, నరసింహ నాయక్, మెట్టుపల్లి రమేష్, ఇండ్ల రవి, ఆగపాటి రాజు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అనుచిత వాక్యాలు చేసిన జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం డివిజన్ ప్రెసిడెంట్ సోమన్న గారి శ్రీధర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ,16 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ సురారం కాలనీ పరిధి లొని సాయిబాబా నగర్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఏక వచనముతో మాట్లాడిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మను 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సోమన్న గారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఖబర్దార్ జగదీష్ రెడ్డి ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హరికిరణ్. నాగిరెడ్డి. రంగారావు శ్యామ్.అరుణ్, నాగేష్ రెడ్డి, రాకేష్, యాసిన్. యూసఫ్. రాహుల్. వెంకట్. హస్రాప్ షాపి. ఆరిఫ్.వాసు. సీతారాంరెడ్డి కరీం. శ్రీను.అర్చన. ప్రసన్న. సంతోషి నాగేందర్. సుబ్రహ్మణ్యంరెడ్డి. నజీర్. ఘపర్. అప్సర్.ఖలీల్. తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం



ఇనుగుర్తి,14 మార్చి (క్రాంతిన్యూస్): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ ఉత్సవాలు ఆదివారం రాత్రి స్వామివారి పవళింపు సేవతో ముగిసాయి. అంతకుముందు శనివారం రాత్రి స్వామివారికి శేష వాహన ద్వాదశ సేవలు ఘనంగా నిర్వహించారు.స్వామివారికి స్థానిక గుట్టపై ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పురవీధులలో శేష వాహనంపై ఊరేగింపు నిర్వహించగా, గ్రామ ప్రజలు స్వామివారి నామస్మరణతో తరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ వద్దిరాజు సోదరులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

ఇల్లందు,16 మార్చి (క్రాంతిన్యూస్) : ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు పట్టణం జే.కే కాలనీలో కొత్తగా మంజూరైన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలించి పేదలకు ఎటువంటి న్యాయం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తుంటే చూసి ఓర్వలేక కాకిగోల చేస్తుందని తెలిపారు. వారి విమర్శలు తిప్పికొట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఇల్లందులో రూ.35కోట్లతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో భాగంగా 58నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రూ.200కోట్ల చొప్పున మొత్తం 11,600కోట్లను కేటాయించుకొని ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని నియోజకర్గాల్లోనూ ఈ స్కూల్స్ కి శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు.



# దళితులను అవమానిస్తే రాజకీయ సమాధి చేస్తాం


**దళిత ద్రోహులు కే.టి.ఆర్, జగదీశ్వర్ రెడ్డి.**

**అగ్రకుల అహంకారంతో నోరు జారిన బి.ఆర్.యస్ ఎమ్మెల్యే.**



గీసుకొండ:16 మార్చి (క్రాంతిన్యూస్) టీపీసీసీ, డిసిసి మరియు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం గీసుకొండ మండలం ఊకల్ క్రాస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిచడం జరిగింది. గత కొద్దిరోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ రావుని వ్యక్తిగతంగా దళితుడని కారణంతో ఏక వచనంతో సంబోధిస్తూ నువ్వు ఎంత అన్నటుగా అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి జగదీశ్వర్ రెడ్డి మరియు కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్నం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గీసుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మన పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను అవమానపరుస్తూ అవహేళనలు చేస్తూ జగదీశ్వర్ రెడ్డి, కేటి ఆర్ యొక్క అగ్రకుల ధోరణిని ప్రదర్శించి విషం చిమ్ముతున్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడిన తర్వాత తెలంగాణ శాసనసభాపతిగా కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ రావు ని శాసనసభాపతిగా నియమించడం ఓర్చుకోలేని కెసిఆర్ అసెంబ్లీకి రావడమే మానేశారు, జగదీశ్వర్ రెడ్డి దళితుడు అధ్యక్ష అని సంబోధించాలా అన్నటుగా వ్యవరిస్తూ ప్రసాద్ రావు ని నువ్వు మాకంటే ఎం గొప్ప కాదు అని ఉద్దేశ పూర్వకంగా వారిని ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను సభ గౌరవాన్ని ధిక్కరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం అనేది మంచి పద్ధతి కాదంటూ వారి యొక్క ప్రవర్తన సరిగా లేనందున జగదీశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పక్షపాతి దళిత, గిరిజన బడుగు, బలహీన వర్గాల కు బాసటగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమరారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ దుబ్బాక సంతోష్ కుమార్ మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్, సుభాష్, నాగరాజు, ల్యాదలా సంపత్, వల్లెం సుధాకర్, దాసారపు సారయ్య, అంకేశ్వరపు రాజు, అనిల్, మోహన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల అనిల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు చావా సినిమా ఆదర్శం.



ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్): ఖమ్మం నగరంలో వినోద థియేటర్ లో ప్రదర్శించబడుతున్న చావా సినిమా యువతకు ఆదర్శంగా ఉందని ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని ఫ్రీ టికెట్స్ అందిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు సుమారు 700 మందికి ఉచితంగా అందించారు.నేడు హిందూ సంస్కృతి, సాంప్రదాయాల పైన

ఏ విధంగా దాడులు జరుగుతున్నాయో అందరూ చూస్తూనే ఉన్నారు.ఇప్పటికైనా

ఓ భారతదేశ యువతరమా,

ఈ సినిమా చూసినాక నైనా ఒక్కొక్క హిందూ యువత ఒక్కొక్క శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ, శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజుల మాదిరిగా పోరాటం చేసి మన ధర్మ రక్షణకు పాల్పడాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలకి చిల్లర సినిమాలు కంటే ఇలాంటి సినిమా ఒక్కటి చూపెట్టండి వారు భవిష్యత్తులో ధర్మరక్షణకు ఏ విధంగా పాల్పడతారో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బి.జె.పి నాయకులు హిందూ సంఘాల నాయకులు విద్యార్థుల సంఘాల నాయకులు ఉద్యోగస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు .

# కొత్త వారికి అవకాశం ఇచ్చిన కృషి కాలనీ నివాసులు

## కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



కుత్బుల్లాపూర్ 16 మార్చి ( క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ

కృషి కాలనీ సంక్షేమ సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కమిటీ సభ్యులు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ను కలిసి సన్మానించారు, నూతన కమిటీ అధ్యక్షులు గా గెలుపొందిన సత్య నారాయణ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులను సురేష్ రెడ్డి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన కాలనీ వాసులకు మీరు ఎల్లపుడు అందుబాటులో ఉండి వారికీ ఏ అవసరం ఉన్న అండగావుంటు కాలనీ అభివృద్ధికి ముందుండాలి అని సూచించారు. మీకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ఎలాంటి సహాయం అయిన చేస్తానని సురేష్ రెడ్డి అన్నారు.

మీ సహాయ సహకారాలతో మంచి కార్యక్రమాలు చేస్తూ కాలని వారికీ అందుబాటులో ఉంటాము అని అన్నారు.

మీ సహకారం ఎప్పుడు మాకు ఉండాలని కార్పొరేటర్ ను కొరారు. నూతన కమిటీ అధ్యక్షులుగా సత్యనారాయణ గౌడ్, సమీప ప్రత్యార్థి యం డి. పాషా పై విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కృషి కాలనీ స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు

# బేసిక్ లైఫ్ సపోర్ట్ ఎమర్జెన్సీ క్రిటికల్ అవగాహన సదస్సు

ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్): ఖమ్మం ఐఎంఏ డాక్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేసిక్ లైఫ్ సపోర్ట్ పేషేంట్ కేర్ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ అవగాహన మరియు ట్రైనింగ్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ఖమ్మం ప్రైవేట్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తున్నటువంటి వైద్య సిబ్బందికి అత్యవసర పరిస్థితులలో రోగికి అందించవలసిన ప్రథమ చికిత్స మరియు గుండెపోటు వచ్చినప్పుడు రోగికి ప్రథమ చికిత్స సిపిఆర్ ఎలా చేయాలి. అనే అంశంపై ఐఎమ్ఏ అధ్యక్షులు డా”కంభంపాటి నారాయణ రావు కార్యదర్శి డా”కాసుకుర్తి జగదీశ్ బాబు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డా”బొల్లికొండ శ్రీనివాస్ రావు టిఎస్ఎంసి చైర్మన్ ఫైనాన్స్ కమిటీ కుసుమరాజు రవి శ్రీ రక్ష హాస్పిటల్ గోంగూర వెంకటేశ్వర్లు లీగల్ అడ్వైజర్ ఐఎమ్ఏ కూరపాటి ప్రదీప్ డాక్టర్ విజయశ్రీ ,




డాక్టర్ కృష్ణ సుమంత్ డాక్టర్ చౌహన్ గార్ల పర్యవేక్షణలో డాక్టర్ మానస ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా”కుసుమరాజు రవి మాట్లాడుతూ, రానున్న పరిస్థితుల్లో కోవిడ్ తరువాత గుండె వ్యాధులు పెరిగిపోతున్నాయి అన్నారు.

సి.పి.ఆర్ అవగాహన కచ్చితంగా ఉండాలన్నారు. ట్రైనింగ్ తరునంతరం పొందిన వారికి ఐఎంఏ ఆధ్వరంలో సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం స్తంభద్రి మెడికల్ అసోసియేషన్ మెంబర్స్ నరేష్ కుమార్ వీరకుమార్ ఐఎంఏ డాక్టర్స్ కు ఖమ్మం మెడికల్ స్టాప్ బృందం డాక్టర్స్ కు కృతజ్ఞలు తెలిపి శాలువాలతో సత్కరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



ఆత్మకూరు: 16మార్చి(క్రాంతిన్యూస్) ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు లావణ్య వేణు గౌడ్ దంపతుల ఏకైక కుమార్తె సుష్మ-ప్రశాంత్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ జయంత్ లాల్ నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్టిఐ కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్ మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు, రవ్వ శివప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, పోగుల యాదగిరి, వేముల సురేష్, బత్తిని రాజశేఖర్, పిసాల సాంబయ్య, కందకట్ల రమేష్, వేముల సాయి రెడ్డి, రేచర్ల నరేష్, ముదేరా గోపాల్, బండి శ్రావణ్ కుమార్, భూత్ అధ్యక్షులు బత్తిని వీరస్వామి, నకినబోయిన రమేష్, బత్తిని రాజశేఖర్, మాదిరెడ్డి సురేందర్, వజ్ర రవికుమార్, బొల్లికొండ వెంకటేశ్వర్లు, మంగ మల్లికార్జున్, రామకృష్ణ, యర్రం రాంబాబు, ముద్దేర గోపాల్, చెంచు రవి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్రా ప్రతీక ప్రభాస్ కబ్జా నుండి విముక్తి వజ్ర ఇంటి యజమానులు




కుత్బుల్లాపూర్ 16 మార్చి ( క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మధుర నగర్ నిజాంపేట్ లో వజ్రా ప్రతీక్ అపార్ట్మెంట్స్ లో అన్ని అవకతవకలు ఒకటి చెప్పి ఒకటి చేసింది ముందుగా అపార్ట్మెంట్స్ సేల్స్ చేసేటప్పుడు కొనుగోలుదారులకు బ్రోచర్లో చూపించిన విధంగా మాకు ఇవ్వకుండా క్లబ్ హౌస్ విషయంలో చాలా అవకతవకలు చేశారు. క్లబ్ హౌస్ ని కమర్షియల్ గా చేసుకొని పైసలు దండుకుంటున్నారు. క్లబ్ హౌస్ విషయంలో గత మూడు సంవత్సరాలు నుంచి వినియోగదారులు వజ్ర పత్రిక యజమానితో పోరాటం చేస్తూనే ఉన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు బ్రోచర్ లో చూపించింది ఇవ్వకుండా మాకు ఎందుకు ఇలా చేశావు అని అడిగితే ఒక పది బ్లాకులు అయిన తర్వాత అప్పుడు ఇస్తానని చెప్పి కాలకాయత్వం చేస్తూ క్లబ్ హౌస్ లో విజేత సూపర్ మార్కెట్ ,రూమ్స్ రెంటును బిజినెస్ రూపంలో వాడుకుంటున్నాడు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వజ్ర ప్రతిక్ అపార్ట్మెంట్స్ లో మూడు సంవత్సరాలుగా నివసిస్తున్నాము. ఒక సంవత్సరం తర్వాత క్లబ్ హౌస్ నిర్మాణం చేపట్టారు 60 వేల స్క్వేర్ యాడ్ ఇస్తామని మాటిచ్చి 20వేల స్క్వేర్ యార్డ్ ఇచ్చావు వజ్ర ప్రతీక్ యజమాన్యంతో చర్చలు జరిపాము విఫలం అవడంతో రేరా లో కంప్లైంట్ చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుంచి మా యొక్క సమస్యలను రెరా సంస్థకు వివరించాము రెరా వాదోపవాదాలు విన్న తర్వాత ఉత్తర్వులు ఆర్డర్ జారీ చేసింది రేరా ద్వారా మాకు న్యాయం జరిగినందుకు తెలంగాణ రెరా కు ధన్యవాదలు తెలిపుతున్నాం అని వజ్ర ప్రతీక్ ప్లాట్స్ ఏజమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్ర ప్రతీక్ ఇంటి యజమానులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలకు

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి ఆహ్వానం...



కుత్బుల్లాపూర్ 16 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ 128 డివిజన్ రంగా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఈనెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం 19వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు.

ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణ్ రావు, వైస్ ప్రెసిడెంట్ మండవ రాంప్రసాద్, కమిటీ మెంబర్లు ఆనంద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి

**వ్యవసాయ కూలీలకు పింఛన్ మంజూరు చేయాలి.**

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య.**




ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్) : జాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకండ కాంతయ్య డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ముడిపెట్టడం సరికాదని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంతయ్య మాట్లాడుతూ 20 రోజుల పని ప్రాతిపదికన ఇందిరమ్మ భరోసాకు లబ్దిదారులను ఎంపిక చేయడంపై పునరాలోచన చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పూరిత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్లో కేటాయింపులను తగ్గించడంతో పాటు జరిపిన కేటాయింపులను కూడా ఖర్చు చేయడం లేదన్నారు. కోట్ల రూపాయలు గ్రామీణ కూలీలకు కేంద్ర ప్రభుత్వం బకాయి పడిందని ఆయన తెలిపారు. రైతు భరోసా మాదిరి కూలీ భరోసా పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ప్రతి కూలీ కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు. ఉపాధి హామీ పథకం పని కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు ఖాతాల్లో జమ చేయాలని కాంతయ్య డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.700 కూలీ గిట్టేలా పథక నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వం పెరిగిన జీవన వ్యయం, నిత్యావసర వస్తువుల పెరుగుదలను ప్రాతిపదిక కూలీ నిర్ణయించాలని కాంతయ్య కోరారు. రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని ఇందుకు త్వరలోనే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కాంతయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, సంఘం నాయకులు దండు ఆదినారాయణ, అయోధ్య, రామలక్ష్మి, కంపసాటి వెంకన్న, బానోత్ రామ్మూర్తి, బత్తిన సీతారాములు, మేళ్లచెరువు వీరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణానికి సాంస్కృతిక రంగం యొక్క పాత్ర విశేషమైనది.



ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్): నెల నెలా వెన్నెల 92 వ నెల కార్యక్రమం భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర నేత నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి సమాజం ముందడుగు వేయడానికి సాంస్కృతిక రంగం యొక్క పాత్ర గొప్పదని స్వాతంత్రోద్యమం కానీ ఆ తర్వాత క్రమంలో జరిగిన అనేక ఉద్యమాలకు సాంస్కృతిక రంగం యొక్క కృషి అద్భుతమని అన్నారు. వాటి పునాదులే నేటి అభ్యుదయ ప్రజాస్వామిక నేపథ్యానికి ఖమ్మం జిల్లా ప్రత్యేకతను ఇనుమడింప చేయడానికి పునాదిగా ఉన్నాయని అన్నారు ఆ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇటువంటి అభ్యుదయకర కార్యక్రమాలు నిర్వహిస్తున్న నెలనెలా వెన్నెల లాంటి కార్యక్రమాలు గొప్పవని అన్నారు. వెన్నెల కురిస్తే వెలుగు వచ్చినట్లు మన మెదడులలో అభ్యుదయ భావజాలాన్ని చైతన్యవంతమైన నాటక రంగాన్ని మనందరికీ అందిస్తున్న ఈ నెల నెలా వెన్నెల పండు వెన్నెలలాగా కురియాలని అభిలాషించారు. ప్రస్తుతం సాంస్కృతిక రంగంలో కూడా కలుషిత సాంస్కృతిక విచ్ఛిన్నకర శక్తులు వచ్చి ప్రజాస్వామ్య అభ్యుదయ విలువలకు నష్టం చేయ చూస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెల లాంటి అభ్యుదయకర సాంస్కృతిక వైభవం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులు కురివెళ్ల ప్రవీణ్ మిత్ర గ్రూప్ చైర్మన్. ఎం.ఏ జబ్బార్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు. పాల్గొని ప్రసంగించారు సభకు ముందు

నెల నెల వెన్నెల ప్రధాన బాధ్యులు మోటమర్రి జగన్మోహన్ రావు సహధర్మచారిని





మోటమర్రి ఇందిరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

ఈ కార్యక్రమానికి ముందు నటరాజ నాట్య నికేతన్ గురువు మాధవరావు శిష్యులు నామ ప్రణవిక మరియు యుక్తిక అభినయ రుద్ర నాట్యాలయం గురువు ఫణిల్ ,కణతాల శిష్య బృందం హృతిక, ఇషిక ,తదితరుల శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశాయి.

## స్పీకర్‌కి జగదీష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ సభ్యుల నిరసన

## -జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



వరంగల్ 16 మార్చి (క్రాంతిన్యూస్ ): తెలంగాణఅసెంబ్లీ మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పీకర్ పై చేసినవ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలి స్పీకర్‌ను అవమానపరిచినందుకు జగదీష్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని కాంగ్రెస్ పరకాలనియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు సంగెంమండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డిఆధ్వర్యంల

తెలంగాణ అసెంబ్లీ దళిత స్పీకర్ పై అనుచితవ్యాఖ్యలు చేసినటువంటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతూ, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, గ్రేయిన్ మార్కెట్ ఎనుమాముల డైరెక్టర్లు,అచ్చ నాగరాజు, బానోత్ నరసింహా నాయక్, మండల సమన్వయ కమిటీ సభ్యులు. ఇండ్ల రవి, విలాసాగరం వెంకటేశ్వర్లు, కాగితాల జగన్నాథ చారి, బోల్లబోయిన కిషోర్,మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఆగపాటి రాజు,మునుకుంట్ల కోటేశ్వర్, మహిళాఅధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి, వంజరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సారంగం,

కుంటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పెంతల ప్రతాప్, జున్న రాజమల్లు బిక్కిరెడ్డి పిచ్చిరెడ్డి ఉండిల మల్లికార్జున్ సంగెం గ్రామ యూత్ కాంగ్రెస్ మాజి అధ్యక్షులు గుండేటి రాజేష్, శంకర్రావు, నాగేష్, ఎండి షకీల్, కావటి రాజు, చిర్ర గోపి, జున్ను రాజ్ కుమార్, జున్న రాజమల్లు, పేర్ల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులుకుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మాదిగలకు కేటాయించిన భూములను వారికే ఇవ్వాలి... పందిటి సుబ్బయ్య

నెల్లూరు ,16 మార్చి (క్రాంతిన్యూస్): ఇందుకూరుపేట మండలం కోరుటూరులో అగ్రవర్ణాల వారు మాదిగలకు ఇచ్చిన భూములను ఆక్రమించడమే కాకుండా వారిపై దౌర్జన్యం చేస్తున్నారని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య ఆరోపించారు. ఆదివారం నగరంలో జగజీవన్ రావు భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాదిగల భూములను ఆక్రమించిన అగ్రవర్ణాల వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. 1994 వ సంవత్సరంలో ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామంలో 25 మంది మాదిగలకు అసైన్మెంట్ భూములను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అయితే అక్కడ పంటలు పండక పోవడంతో మాదిగలు జీవనోపాధి కోసం వేరే మార్గాలను ఎంచుకొని ఆ భూములు విషయాన్ని పట్టించుకోలేదన్నారు. ఇదే అదనుగా భావించిన అగ్రవర్ణాల వారు ఆ భూములను ఆక్రమించుకున్నారన్నారు. ఇదేమిటని అడగపోతే దౌర్జన్యం చేస్తున్నారని చెప్పారు. మాదిగలకు చెందిన భూముల విషయంలో తక్షణం సర్వే చేయించి వారు భూములను వారికి అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు. మాదిగలపై పై దౌర్జన్యం చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు...

## జవహర్ లాల్ కి పలువురి ఘన నివాళి




ఖమ్మం,16 మార్చి (క్రాంతిన్యూస్) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మేడ్చల్ జిల్లా పోలీస్ కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ , డిఎస్పి , వైరా మాజీ ఎమ్మెల్యే సోదరుడు జవహర్ లాల్ కర్మ , సంతాప సభ లో పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం చిన్న

ఈ ర్లపూడి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు సమక్షంలో జరిగిన కర్మ, సంతాప సభ లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రవీంద్ర నాయక్ లు పాల్గొని, ఘనంగా నివాళులు అర్పించారు. కొద్దిసేపు జవహర్ లాల్ చిత్రపటం ఎదుట శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సేవలను కొనియాడారు. మృతుడు జవహర్ లాల్ సోదరులు వైరా మాజీ శాసనసభ్యులు మదన్ లాల్,ఎఫ్.సి.ఐ మేనేజర్ సుందర్ లాల్, కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి స్పందన, మీడియా ఇన్చార్జి త్రివేణి ,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి ,ఉపాధ్యక్షురాలు విజయ, గౌరవ సలహాదారులు కే .లక్ష్మి ,పి .జ్యోతి లు పాల్గొని, నివాళులు అర్పించారు.

## కాలానికి ఎన్ని హద్దులో..నిలకడ సాధ్యమా..

హైదరాబాద్/తిరుపతి,16 మార్చి (క్రాంతిన్యూస్):ఎన్నో ఎన్నెన్నో ఆలోచనల మధ్య ఎగిసిపడే రామచిలకగా తారసపడ్డావ్.. ఒకరికొకరు అభిప్రాయాలతో కలిసిపోయామ్..కాలం పెరిగేకొద్దీ.. ఎవరికీ ఏ దుర్బుద్ధి వచ్చిందో ఏమో..రాను రాను అనుకోని అకార సంఘటనలకు భేద్దాభిప్రాయాలు.. ఇరువురి మనసులో ఏదో వెలితి..అయినను ఎప్పటికప్పుడు మరిచిపోతూ జీవనం గడిపేస్తూ..సంతోషంలో మునిగి పొందిన వేళా..ఒక చిన్నమాటకు హద్దులు మీరి విమర్శలు చేసుకొంటూ..మనశాంతి కరువై ఆ దాంపత్య జంటకైనను లేదా సహజీవన జంటలకు నచ్చనివి ఇరువురు చేసుకొంటూ..ఇంకొక్కరికి తెలిసేలా అవకాశమిస్తూ..హెచ్చుతగ్గుల మాటలతో వ్యత్యాసం పెరిగి ఆత్మహత్యలు.. హత్యలు.. ఇతర చెడు అలవాట్లకు బానిసై వారి వారి జీవితాలను సర్వనాశనం చేసుకొంటుంటారని విమర్శకుడు, విశ్లేషకుడు, కవిబ్రహ్మ, సోషల్ వర్కర్, ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ 'విజయసంకల్పం ప్రసాద్' తెలియజేశారు. వృత్తిరిత్యా వివాహిత,వారి సహభాగస్వామి అలసట నేపథ్యంలో కొంచెం అసహనం, చికాకు, నిర్లక్ష్యంగా వ్యవహరించుకొంటూ.. దాంపత్య బంధంలో ఒకరినొకరు అకారణంగా చిన్న చిన్న విషయాలను తారాస్థాయికి తీసుకొనిపోతూ.. వారి జీవితాలను అస్తవ్యస్తం చేసుకొంటుండడం ఇటీవల ప్రింట్ మీడియాలో, సినిమాలలో, టీవీ లలో వారి వారి విపరీతాలను చూస్తున్నాం.. తెలుసుకొంటున్నాం. మనిషి జీవితం ఇంతేగా.. మనిషి జీవితమూ అంతే.. చర్మం కప్పి ఉంచినంత కాలం మనుషులు ఆకర్షణీయంగా కనబడతారు. ఆకర్షణలో చూసేవారు వారిని వివిధ ముద్దు పేర్లతో గుర్తుపడతారు.అది సాధారణ వ్యాపకంతోపాటు మనిషిని మానవణీయతకు దగ్గర చేసే ఆధ్యాత్మిక శక్తి కి అనువుగా రూపాంతరం చేస్తాడు.మనిషి ప్రవర్తన,మానవ ఆలోచనకు అనుగుణంగా ఉంటుంది. కష్టసాధ్యమైనా వైరాగ్యం వైపు మనిషి దృష్టి మరలితే అవాంతరాలు పొందేందుకు పొందుతాడు.మానవ జీవితాలు కొన్ని సందర్భాల్లో అహంకార మమకారాలతో నిండి ఉంటాయి. 'నేను' అనేదే 'ఆత్మ' అని అందరికీ తెలుసు. అందరిలో ఉండే ఆత్మ తరతమ భేదాలు లేనిది.

నేను', 'అహంకారం'గా రూపుదిద్దుకుంటే మనిషి సాధనలో కిందకు జారతాడు.సరిచేసుకోకపోతే అహంకారంతో పాటు లోభ కామాలకు వశులై దుర్యోధన రావణులు వినాశనాన్ని కొనితెచ్చుకోక తప్పదని పెద్దలు చెబుతుంటారు. భగవంతుడిచ్చిన దేహం, సంపద తన ప్రయోజకత్వంగా భ్రమపడతాడు మనిషి.వందల్లో ఒకరు తమ శక్తి సామర్థ్యాలు, గొప్పదనం భగవంతుడి అనుగ్రహంగా తెలుసుకుంటారు. తినడం, తాగడం, నిద్రపోవడం, ఉద్యోగ, వ్యవసాయ వ్యాపారాలు, కాలక్షేపన చేయడం మాత్రమే జీవితం కాదు. సేవ ఓ సామాజిక బాధ్యత. దాన్ని స్వీకరించే మహనీయులు సమాజంలో ఇతరులకు మార్గదర్శకులవుతారు. కొందరి దయనీయ జీవితాలు, ఇంకొందరి అదృష్టవంతులలో జ్ఞానజ్యోతులు వెలిగిస్తాయి. కనిపించే భవనాలు, మనుషుల అందచందాలు, సంపద శాశ్వతం కావని, శాశ్వతమైనదేదో తెలుసుకొని దాన్ని సాధించాలన్న కనువిప్పు కలిగినవారు ధన్యులు. ఇలా వివిధ తరంగ వ్యాపకాలతో మానవుని జీవన విధానం అహంకారపు జ్వాలలను నియంత్రణ చేసుకొని ఒక్క క్షణం మోపిన అభాండాలను సరిచేసుకొని భగవంతుడిచ్చిన మానవ జన్మకు సార్థకత చేసుకొని లేని అత్యాశలకు, మాయలకు, కారణమే లేని కారణాలతో దూరాన్ని పెంపొందించుకోకుండా.. మత్తుకు,చెడు ఆలోచనలకు తావివ్వకుండా ఆనందం నిలయానికి కేరాఫ్ గా నిలుస్తూ.. కులమత వర్గ విభేదాలు -వయసు తారతమ్య భేదం లేకుండా చక్కటి అనుబంధంగా మీ జీవన విధానాన్ని నిర్మించుకోవాలని విశ్లేషకుడు, విమర్శకుడు, సోషల్ వర్కర్, ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ విజయసంకల్పం ప్రసాద్ తెలియజేశారు.



విజయసంకల్పం ప్రసాద్

(ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్, కవిబ్రహ్మ,

విమర్శకుడు, విశ్లేషకుడు, సోషల్ వర్కర్)

## భక్తవత్సలుడి కళ్యాణ ముగింపు వేడుకలు



నర్సింహులపేట 16 మార్చి (క్రాంతిన్యూస్): మండల కేంద్రంలోని ఏడుకొండలవాడి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఐదు రోజులు ఎంతో వైభవపేతంగా, కన్నుల పండుగగా నిర్వహించిన వేద పండితులు, 16-3-2025 ఆదివారం రోజున పాల్గుణ విధియ, ఉదయం 9 గంటలకు పూర్ణహుతి హెూమం,

ధ్వజపట ఉద్వాసన, మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి చక్ర తీర్థం (చక్రస్నానం) దేవతోద్వాసన, శ్రీ పుష్పయాగం, ఏకాంత సేవలు,చేసి ఆచార్యుల సన్మానం, మహాదాశీర్వచనతో, వేద పండితులు ఉత్సవ పరి సమాప్తి తెలిపారు. ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించుటకు, సహకరించిన డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కు, భక్తజన కోటికి, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ, ఆరోగ్యశాఖ వారికి, దాతలకు, మీడియా మిత్రులకు, ఆలయ సిబ్బందికి, ఆలయ కార్య నిర్వహణ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్, మార్కశేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులతో ఆటో యూనియన్ సభ్యులు

### ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



నర్సింహులపేట, మార్చి16(క్రాంతిన్యూస్): ఆదివారం మండల కేంద్రంలోని మజీద్ లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాసమున్న ముస్లింలకు పండ్లు, స్వీట్ లు తినిపించి విరమింప చేశారు. మతగురువు మౌలం సాబ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఆటో యూనియన్ అధ్యక్షుడు బొమ్మగాని సురేష్, బత్తుల రమేష్ కొండబత్తిని రమేష్, మధు, కిషోర్, ముత్యాల సంతోష్, ఉపేందర్, సాయిలు, సుధాకర్, ఉమేష్, శ్రీపాల్, సమ్మెట. రమేష్, బాల్నె శ్రీనువాస్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్ట్ ను ఖండిస్తూ నిరసన.




హనుమకొండ16 మార్చి (క్రాంతిన్యూస్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సి వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు,ఫలితలను విడుదల చేయుటను, రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి ముఖ్య నాయకుల ముందస్తు అరెస్టును ఖండిస్తూ ధర్మసాగర్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో మెయిన్ రోడ్డు వద్దసీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి వ్యతిరేకంగా టైర్ తగల బెట్టి నిరసన తెలియచేయడం జరిగినది ఈ కార్యక్రమంలో చిలుక రాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, కొట్టె కళ్యాణ్ మాదిగ, మండల నాయకులు, నక్క రమేష్ మాదిగ మండల నాయకులు, పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు ధర్మసాగర్ మండల కేంద్రం నుండి బయలుదేరిన మహిళలు



హనుమకొండ16 మార్చి (క్రాంతిన్యూస్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు సీఎం సభకు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. మహిళలు మాట్లాడుతూ ధర్మసాగర్ మండలం బస్సు మహిళా సంఘాలకు ఇవ్వటం శ్రీనిధి చెక్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేస్తున్న రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడానికి ప్రతి గ్రామం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్తున్నామని. సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల యొక్క మహిళలు పాల్గొన్నారు.





## ఉలవలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..? తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

హెల్త్ న్యూస్,16 మార్చి (క్రాంతిన్యూస్):ప్రాచీన కాలం నుంచి ఉలవలను మనం ఆహారంగా ఉపయోగిస్తున్నాం. ఉత్తర భారత దేశంలోనూ చాలా మంది ఉలవలను తింటుంటారు. దీంతో పలు రకాల వంటకాలను చేయవచ్చు. ఉలవలతో చేసే చారు ఎంతో రుచిగా ఉంటుంది. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, కార్బొహైడ్రేట్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఉలవలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి దయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. షుగర్ ఉన్నవారికి ఉలవలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఉలవలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ కూడా తగ్గుతుంది.

మూత్రాశయ సమస్యలకు..

ఉలవలు మనకు పలు రకాల రంగుల్లో లభిస్తాయి. అయితే ఎరుపు రంగులో ఉండే ఉలవలను చాలా మంది వాడుతుంటారు. నవ ధాన్యాల్లో ఉలవలు కూడా ఒకటిగా పేరుగాంచాయి. ఉలవలతో కషాయం లేదా చారు చేసి తాగుతుంటే మూల వ్యాధి తగ్గుతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. శరీరంలో ఉన్న కఫం అంతా కరిగిపోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి హితకరంగా ఉంటుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. స్త్రీలకు నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఉలవలతో నీళ్లను లేదా చారును తయారు చేసి తింటుంటే గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. ఇవి ఆకలిని పుట్టిస్తాయి. అజీర్తి సమస్యను తగ్గిస్తాయి.

కంటి చూపు పెరుగుతుంది..

ఉలవలను తింటుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు ఉండవు. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఉలవల్లో ప్రోటీన్లు అధికంగా



ఉంటాయి. కనుక ఎదిగే పిల్లలకు ఇవి చక్కని ఆహారంగా పనిచేస్తాయి. ఉలవల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తయారయ్యేలా చేస్తుంది. ఉలవల్లో మాలిబ్డినం అనే ఖనిజం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రోగాల నుంచి మనల్ని రక్షిస్తుంది. ఉలవలను ఉడకబెట్టి లేదా మరిగించి నీళ్లను లేదా కషాయం వంటివి చేసుకుని తాగాల్సి ఉంటుంది. ఉలవలను పొట్టు తీయకూడదు, వేయించకూడదు. అలా చేస్తే వాటిల్లో ఉండే పోషక విలువలు నశిస్తాయి.

జీర్ణ సమస్యలకు..

ఉలవలను మొలకెత్తించి తింటే వాటిల్లో ఉండే పోషకాలు గణనీయంగా పెరుగుతాయి. ఉలవలను తింటే ఆకలి పెరుగుతుంది. ఏ ఆహారం కూడా తినాలనిపించని వారు ఉలవలను తింటుంటే నాలుకకు రుచి తెలుస్తుంది. వీటిని తింటే కఫం పలుచగా మారి బయటకు వస్తుంది. దీంతో దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం పోతుంది. కళ్లు నీరు కారడం తగ్గుతుంది. కళ్లలో వచ్చే పుసులు తగ్గుతాయి. మూత్రాశయంలో తయారయ్యే రాళ్లను కూడా ఉలవలు బయటకు పంపిస్తాయి. తరచూ వెక్కిళ్లు వస్తుంటే ఉలవలను తింటే తగ్గిపోతాయి. ఉలవలను తింటే మల విసర్జన సాఫీగా జరుగుతుంది. ఉలవలు సహజంగానే శరీరంలో వేడిని పుట్టిస్తాయి. కనుక వేడి శరీరం ఉన్నవారు వేసవిలో వీటిని తింటే వీటికి తోడుగా మజ్జిగను కూడా తీసుకోవాలి. దీంతో శరీరం అతి వేడి చేయకుండా ఉంటుంది.

## ఏం చేసినా పొట్ట దగ్గరి కొవ్వు కరగడం లేదా..?


హెల్త్ న్యూస్,16 మార్చి (క్రాంతిన్యూస్):అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ఎంత కష్టంగా ఉంటుందో అందరికీ తెలిసిందే. బరువు సులభంగా పెరుగుతారు. కానీ దాన్ని తగ్గించుకోవడమే చాలా కష్టం. అయితే బరువు ఎంత కంట్రోల్‌లో ఉన్నా కొందరికి పొట్ట దగ్గర కొవ్వు మాత్రం అధికంగానే ఉంటుంది. దీన్ని తగ్గించుకునేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. అయితే పొట్ట దగ్గరి కొవ్వును కరిగించుకునేందుకు చాలా ట్రై చేశాం. కానీ ఏవీ పనిచేయడం లేదు.. అని వాపోయేవారు ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్న కొన్ని సూచనలు పాటించాలి. దీంతో ఫలితం త్వరగా వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఈ సూచనలను కచ్చితంగా 3 నెలల పాటు పాటిస్తే మీ పొట్ట కరిగిపోయి ఫ్లాట్ మారుతుందని వారు అంటున్నారు. ఇక ఆ సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

జంక్ ఫుడ్‌ను మానేయాలి..

పొట్ట దగ్గరి కొవ్వు కరగాలని భావించే వారు ముందుగా చేయాల్సిన పని.. జంక్ ఫుడ్‌ను అసలు తినకూడదు. జంక్ ఫుడ్ వల్లే పొట్ట దగ్గర కొవ్వు చేరుతుంది. ముఖ్యంగా నూనెలో వేయించిన పదార్థాలు, చిరు తిళ్లు, స్వీట్లు, చక్కెర ఉండే పదార్థాలు తినకూడదు. అలాగే మద్యం సేవించకూడదు. మద్యాన్ని సేవించినా కూడా పొట్ట దగ్గర కొవ్వు చేరుతుందన్న విషయాన్ని గ్రహించాలి. అలాగే ధూమపానం కూడా చేయరాదు. ఇది కూడా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. పొట్ట దగ్గర కొవ్వును కరిగించేందుకు గాను రోజూ మీకు కావల్సిన మొత్తంలో మాత్రమే ఆహారాన్ని తినాలి. మరీ అధికంగా ఆహారం తినకూడదు. అలాగని పూర్తిగా ఆహారాన్ని తగ్గించడం కూడా మంచిది కాదు. కనీసం 1500 క్యాలరీలు లభించేలా ఆహారం తీసుకోవాలి. దీంతో కొవ్వు కరిగే ప్రక్రియ మొదలవుతుంది.

ప్రోటీన్లను తీసుకోవాలి..

ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. చికెన్, కోడిగుడ్లు, ప్రాన్స్, చేపలు, పనీర్, ఇతర పాల ఉత్పత్తులలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో తరచూ తీసుకోవాలి. అలాగే ఫైబర్ అధికంగా ఉండే పప్పు దినుసులు, కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలను తినాలి. నట్స్, విత్తనాలు, నెయ్యి, వెజిటబుల్ ఆయిల్స్‌ను కూడా తీసుకోవచ్చు. ఇవన్నీ




ఆరోగ్యకరమైన కొవ్వును కలిగి ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు, పొట్ట దగ్గరి కొవ్వు కరిగేందుకు సహాయం చేస్తాయి. అలాగే రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. 30 నిమిషాల పాటు వాకింగ్ చేసినా చాలు, పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

6:1 రూల్‌ను పాటించాలి..

పొట్ట దగ్గరి కొవ్వును కరిగించేందుకు గాను మీరు 6:1 రూల్‌ను పాటించాలి. ఇందులో బాగంగా వారంలో 6 రోజుల పాటు వ్యాయామం చేస్తూ డైట్ పాటించాలి. ఇతర జంక్ ఫుడ్, అన్ని రకాల అనారోగ్య కరమైన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఒక్క రోజు మాత్రం మీరు మీకు ఇష్టమైన ఆహారం తినవచ్చు. ఆ రోజు వ్యాయామం కూడా చేయాల్సిన పనిలేదు. కానీ వారంలో 6 రోజులు మాత్రం కచ్చితంగా డైట్‌ను పాటించాలి. దీన్ని చాలా మంది సెలబ్రిటీలు పాటిస్తుంటారు. దీని వల్ల తమకు ఇష్టమైన ఫుడ్‌కు దూరం అవుతున్నామన్న బెంగ ఉండదు. పైగా లాభాలు కూడా పొందవచ్చు. అలాగే పొట్ట దగ్గరి కొవ్వును కరిగించేందుకు నిద్ర కూడా అవసరమే. రోజూ కనీసం 7 నుంచి 8 గంటల నిద్ర ఉండేలా ప్లాన్ చేసుకోండి. ఇది కూడా మీ శరీర శక్తి స్థాయిలను గణనీయంగా పెంచుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చువుతాయి. పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. ఇలా పలు సూచనలు పాటిస్తే పొట్ట దగ్గరి కొవ్వును కరిగించడం పెద్ద కష్టమేమీ కాదని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు.

## బాదుషా ఆరోగ్య ప్రయోజనాలు

హెల్త్ న్యూస్,16 మార్చి (క్రాంతిన్యూస్): తీపి పదార్థాలలో బాదుషా స్వీట్ ప్రత్యేకం. వీటిని చూడగానే నోరు ఊరుతుంది. సహజంగా స్వీట్లు మితంగా తీసుకుంటే మేలు చేస్తాయి. మోతాదు మించితే అనారోగ్యాన్ని తెస్తాయి. బాదుషా తింటే కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.బాదుషా పాలతో చేస్తారు కనుక ఇందులో ప్రోటీన్ వుంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచి కండర శక్తికి దోహదపడుతుంది.బాదుషాలో క్యాల్షియం వుంటుంది కనుక ఎముక పుష్టికి మేలు చేస్తుంది.బాదుషాలో కాస్తంత



నిమ్మరసం కూడా వాడుతారు కనుక సి విటమిన్ వుంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదుషాలో బాదములు కూడా వుంటాయి, ఇవి అధిక బరువును తగ్గించేందుకు ఉపయోగపడతాయి.అంతేకాదు, వీటిలోని విటమిన్ ఇ గుండె సంబంధిత సమస్యలు, కేన్సర్ వంటి వ్యాధులను నిరోధిస్తాయి.పిస్తా పప్పులు కూడా వాడుతారు కనుక ఇవి కంటి దృష్టికి మేలు చేస్తాయి.బాదుషాలో యాలుకల పొడి కలుపుతారు కనుక అది నోటి దుర్వాసనను అడ్డుకుంటుంది.ఇందులో నేయి కలుపుతారు కనుక అది జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది.

## ఇలాంటివారు బీట్‌రూట్ జ్యూస్ తాగరాదు

హెల్త్ న్యూస్,16 మార్చి (క్రాంతిన్యూస్):బీట్‌రూట్ జ్యూస్. రక్తం తక్కువగా వుందనీ, శరీరానికి రక్తం బాగా పడుతుందని కొందరు బీట్‌రూట్ జ్యూస్ తాగుతుంటారు. ఐతే ఇలాంటి సమస్యలున్నవారు బీట్‌రూట్ రసం తాగకూడదు. ఎవరు తాగకూడదో తెలుసుకుందాము.



బీట్‌రూట్ రసం అందరికీ మంచిది కాదు.కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారికి ఇది హానికరం కావచ్చు.తక్కువ రక్తపోటుతో బాధపడేవారు బీట్‌రూట్ రసం తాగడం మానేయాలి.మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి.




KR TV క్రాంతి

సోమవారం 17 మార్చి 2025

# క్రీడలు

epaper.krtvnews.com




## కుల్‌దీప్ వరల్డ్ నంబర్ వన్ స్పిన్నర్..
## నా రీ-ఎంట్రీ గురించి ఆలోచించట్లేదు: చాహల్



స్పోర్ట్స్ న్యూస్,16 మార్చి (క్రాంతిన్యూస్): కుల్‌దీప్ యాదవ్ భారత జట్టు తరఫున రాణిస్తుందుకు సంతోషంగా ఉన్నానని టీమ్‌ఇండియా మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. ప్రస్తుతానికి భారత జట్టులోకి పునరాగమనం చేయడం తన చేతుల్లో లేదని.. కాబట్టి దాని గురించి ఆలోచించడం లేదని చెప్పాడు. టీమ్‌ఇండియాలో ఒకప్పుడు 'కుల్చా' జోడీ హవా కొనసాగింది. ఈ మణికట్టు మాంత్రికులు తమ స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టి మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. కానీ, కొన్ని నెలల క్రితం నుంచి చాహల్ భారత వన్డే జట్టుకు దూరమయ్యాడు. అతను చివరి వన్డే ఆగస్టు, 2023లో ఆడాడు. మరోవైపు, కుల్‌దీప్ యాదవ్ టెస్టులు, వన్డేల్లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు.

'భారత జట్టులోకి పునరాగమనం చేయడం అనేది నా చేతుల్లో లేదు. కాబట్టి దాని గురించి ఆలోచించను. ప్రస్తుతం కుల్‌దీప్ యాదవ్ ప్రపంచంలోనే నంబర్ వన్ మణికట్టు స్పిన్నర్. ఐపీఎల్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడు బౌలింగ్ చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. కుల్‌దీప్‌తో కలిసి బౌలింగ్ చేయడం నాకు ఇష్టం. మా ఇద్దరి మధ్య మైదానంలో, వెలుపల మంచి అనుబంధం ఉంది. అతనితో బౌలింగ్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే మా బౌలింగ్ ఒకే రకంగా ఉంటుంది. ఇద్దరికీ అటాకింగ్ బౌలింగ్ చేయడం చాలా ఇష్టం. పరస్పరం సమన్వయం చేసుకునేవాళ్లం. మేము ఎల్లప్పుడూ ఒకరిపై ఒకరం విశ్వాసం ఉంచాం' అని చాహల్ పేర్కొన్నాడు.

ప్రస్తుతం కుల్చా ద్వయం ఐపీఎల్ 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. కుల్‌దీప్ దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. చాహల్ గత సీజన్ వరకు రాజస్థాన్ తరఫున ఆడి.. ఈ సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా వేలంలో రూ.18 కోట్లు వెచ్చించి మరీ పంజాబ్ చాహల్‌ని దక్కించుకున్న విషయం తెలిసిందే.

## శ్రీలంకను చిత్తు చేసిన న్యూజిలాండ్

స్పోర్ట్స్ న్యూస్,16 మార్చి (క్రాంతిన్యూస్): మహిళల క్రికెట్‌లో భాగంగా శ్రీలంకతో మార్చి 16 జరిగిన టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన న్యూజిలాండ్ శ్రీలంకను 113 పరుగులకే (20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి) పరిమితం చేసింది.

న్యూజిలాండ్ బౌలర్లు బ్రీ ఇల్లింగ్, జెస్ కెర్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. ఫ్లోరా డెవాన్‌షైర్, బ్రూక్ హ్యాలీడే చెరో వికెట్ దక్కించుకున్నారు. కెప్టెన్ సూజీ బేట్స్ (4-1-16-0) వికెట్ తీయకపోయినా అ?త్యంత పొదుపుగా



బౌలింగ్ చేసింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో మనుడి ననయక్కార (35) టాప్ స్కోరర్‌గా నిలువగా.. చమారీ ఆటపట్టు (23), కవిశ దిల్హారి (12), నిలాక్షి డిసిల్వ (20), హర్షిత మాధవి (11) రెండంకెల స్కోర్లు చేయగలిగారు. విష్మి గౌతమ్ డకౌట్ కాగా.. సుగంధిక? కుమార్ 1 పరుగు చేసి ఔటయ్యారు.

అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 18.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. సుజీ బేట్స్ (47), బ్రూక్ హ్యాలీడే (46 నాటౌట్) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడి న్యూజిలాండ్‌ను గెలిపించారు. న్యూజిలాండ్ ప్లేయర్స్‌లో జార్జియా ప్లిమ్మర్ 4, ఎమ్మా మెక్‌లియాడ్ 11 పరుగులకు ఔటయ్యారు. హ్యాలీడే.. ఇజ్జీ షార్ప్‌తో (8 నాటౌట్) కలిసి న్యూజిలాండ్‌ను విజయతీరాలకు చేర్పింది.

ఈ గెలుపుతో న్యూజిలాండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-1తో నిలిచింది. తొలి టీ20లో శ్రీలంక న్యూజిలాండ్‌పై సంచలన విజయం సాధించింది. నిర్ణయాత్మక మూడో టీ20 మార్చి 18న డునెడిన్‌లో జరుగనుంది. కాగా, మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌ల కోసం శ్రీలంక న్యూజిలాండ్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో తొలుత జరిగిన వన్డే సిరీస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్ 2-0 తేడాతో గెలుపొందింది.

## టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగనున్న సన్ రైజర్స్ హైదరాబాద్



స్పోర్ట్స్ న్యూస్,16 మార్చి (క్రాంతిన్యూస్): గత సీజన్ లో అనూహ్యంగా ఫైనల్ కి దూసుకొచ్చి కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో పరాజయంపాలై రన్నరప్ టైటిల్ తో సరిపెట్టుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్ లో మరింత దూకుడుగా ఆడి టైటిల్ సాధించాలని ప్రణాళిక సిద్ధం చేసుకుంది.

ఆరు సంవత్సరాల విరామం తర్వాత సన్ రైజర్స్ 2024లో తొలిసారి ఫైనల్‌కు చేరుకుంది. సన్ రైజర్స్ తమ మొదటి ఏడు మ్యాచ్ ల లో ఐదింటి లో విజయం సాధించి గత సీజన్ లో శు భారంభం చేసింది. చివరి దశలో మరో మూడు విజయాలు నమోదు చేసుకొని గ్రూప్ దశ చివరిలో రాజస్థాన్ రాయల్స్ తో పాటు 17 పాయింట్లతో సమంగా నిలిచింది. కానీ మెరుగైన నెట్ రన్ రేట్ తో సన్ రైజర్స్ రెండవ స్థానం పొందింది. ఆ తర్వాత క్వాలిఫైయర్ 1లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో పరాజయం చవిచూసింది. కానీ క్వాలిఫైయర్ 2లో రాజస్థాన్ రాయల్స్ ను ఓడించి ఫైనల్‌కు చేరుకుని అక్కడ మళ్ళీ నైట్ రైడర్స్ చేతిలో పరాజయం చేతిలో పరాజయం చవిచూసి రన్నర్ ఆప్ తో సర్దుకోవాల్సి వచ్చింది.

బ్యాటింగ్ బ్యాండ్ బాజా

గత సీజన్‌లో బ్యాటింగ్ బ్యాండ్ బాజాతో ప్రారంభించి ప్రత్యర్థులను హడలెత్తించిన సన్ రైజర్స్ ఈ ఏడాది కూడా తమ ఫార్ములా లో పెద్దగా మార్పులు చేయకపోవచ్చు. ఆస్ట్రేలియా కి చెందిన ట్రావిస్ హెడ్, భారత్ యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ల ద్వయం ప్రారంభం లో తమ విధ్వంసకర బ్యాటింగ్ తో ప్రత్యర్థులను పరుగులు పెట్టించారు.

గత సీజన్ లో మూడుసార్లు 250 పరుగులు కి పైగా స్కోర్ చేసి సన్ రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా రికార్డును సృష్టించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పై 3 వికెట్లకు 287 పరుగులు స్కోర్ తో కొత్త రికార్డ్ ని నమోదు చేసింది.

అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ మరియు నితీష్ కుమార్ రెడ్డి ఇప్పటికీ లైనప్‌లో ఉండటంతో మరియు వేలంలో ఇషాన్ కిషన్‌ను చేర్చడంతో, సన్ రైజర్స్ హైదరాబాద్ తన పంథాను మార్చుకునే అవకాశం లేదు.

ఈ సీజన్లో కూడా సన్ రైజర్స్ యొక్క టాప్ ఐదుగురు అలాగే కొనసాగే అవకాశముంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్. లీగ్‌లోని ప్రతి బౌలింగ్ లైనప్‌ను వణికించడానికి ఇది సరిపోతుంది. కర్ణాటకకు చెందిన అభినవ్ మనోహర్ కూడా దిగువ ఆర్డర్‌లో ఫైర్‌పవర్‌ను జోడిస్తాడు. లీగ్‌లో అత్యంత శక్తివంతమైన బ్యాటింగ్ లైనప్ సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతం.

బలహీనంగా బౌలింగ్

అయితే సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ కొంత బలహీనంగా ఉన్నట్టు కనిపిస్తోంది. భువనేశ్వర్ కుమార్, టి నటరాజన్‌ను తప్పించి వారి స్థానంలో మహమ్మద్ షమీ మరియు హర్షల్ పటేల్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇక సన్ రైజర్స్ ప్రధాన స్పిన్నర్ రాహుల్ చాహర్ కూడా ఇటీవలి కాలంలో ఆశించిన ఫామ్‌లో లేడు. దీంతో కెప్టెన్ పాట్ కమ్మిన్స్ భారత్ సీనియర్ పేసర్ మహమ్మద్ షమీతో కొత్త బంతిని పంచుకోవచ్చు.

సన్ రైజర్స్ తమ ఓపెనింగ్ బౌలర్లుగా ప్రపంచ స్థాయి బౌలింగ్ జతతో బరిలోకి దిగనుంది. అయితే కమ్మిన్స్ మరియు ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా ఇద్దరూ విదేశీ ఆటగాళ్లు అయినందున వారిపై భారం ఎక్కువగా ఉండే అవకాశముంది, జంపా, కమిందు మెండిస్, ఎషాన్ మలింగ మరియు వియాన్ ముల్డర్‌లలో ఒకరిని నాల్గవ విదేశీ ఆటగాడిగా ఆడించాల్సి ఉంటుంది. జంపా ఆడటం అంటే చాహర్‌కు విశ్రాంతి ఇవ్వడం లేదా ఇద్దరు లెగ్ స్పిన్నర్లను ఫీల్డింగ్ చేయడం.

ప్రధాన ఆటగాళ్లు:

పాట్ కమ్మిన్స్: ప్రపంచ ప్రధాన ఫాస్ట్ బౌలర్లలో ఒకడైన పాట్ కమ్మిన్స్ జట్టు పగ్గాలు చేపట్టిన తర్వాత సన్ రైజర్స్ దశ మారిపోయింది. కమ్మిన్స్ నాయకత్వం, అపార అనుభవం ఒత్తిడి లో తట్టుకొని బౌలింగ్ చేయగల సామర్థ్యం సన్ రైజర్స్ విజయాల్లో కీలక పాత్ర వహించే అవకాశముంది.

ట్రావిస్ హెడ్: ట్రావిస్ హెడ్ సన్ రైజర్స్ బ్యాటింగ్ లైనప్‌లో చాలా ముఖ్యమైన భాగంగా మారాడు. టాప్ ఆఫ్ ది ఆర్డర్‌లో అతని విధ్వంసకర బ్యాటింగ్ సన్ రైజర్స్ కి శుభారంభం ఇస్తుందనడంలో సందేహం లేదు.

హెన్రిచ్ క్లాసెన్: టి 20 క్రికెట్‌లో అత్యంత విధ్వంసక మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా హెన్రిచ్ క్లాసెన్ ఖ్యాతి గడించాడు. సులభంగా బౌండరీలను క్లియర్ చేయగల అతని సామర్థ్యం మరియు స్కోరింగ్ రేటును వేగవంతం చేయడంలో నైపుణ్యం అతన్ని సన్ రైజర్స్ కి గేమ్-ఛేంజర్‌గా చేస్తాయి.

అభిషేక్ శర్మ: యువ ఆల్ రౌండర్ అభిషేక్ శర్మ గత సీజన్ లో నిలకడగా ఆడి తన సామర్థ్యాన్ని ప్రదర్శించాడు. అతని దూకుడు బ్యాటింగ్ శైలి, మెరుగైన బౌలింగ్ సన్ రైజర్స్ కి అదనపు బలాన్నిస్తాయి.

సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు

పాట్ కమ్మిన్స్, అభిషేక్ శర్మ, నితీష్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, ట్రావిస్ హెడ్, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఇషాన్ కిషన్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా, అథర్వ తైడే, అభినవ్ మనోహర్, సిమర్‌జీత్ సింగ్, జీషాన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కట్, కమిందు మెండిస్, అనికేత్ వర్మ, ఎషాన్ మలింగ, సచిన్ బేబీ, వియాన్ ముల్డర్.

# భారీ ధరకు అమ్ముడుపోయిన నాని 'హిట్ 3' ఓటీటీ రైట్స్




అగ్ర కథానాయకుడు నాని సినిమా సినిమాకీ తన మార్కెట్‌ను పెంచుకుంటూ పోతున్నాడు. హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో హిట్లు అందుకున్న నాని రీసెంట్‌గా కోర్ట్ సినిమాతో మరో హిట్‌ని ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేష్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ఓటీటీ రైట్స్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. సినిమా సినిమాకు నాని డిమాండ్ పెరుగుతుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ హిట్టవ్వడం, ఇప్పుడు ఓటీటీ డీల్ చూస్తుంటే నాని పట్టిందల్లా బంగారమవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు.

# ఈ సినిమాకు నీతో పనిలేదు.. వెళ్లిపో



నయనతారని అభిమానులు 'లేడీ సూపర్‌స్టార్' అని ప్రేమతో పిలుచుకుంటూ ఉంటారు. నిజానికి శిఖరాగ్రాన ఉంటే కానీ 'సూపర్‌స్టార్' బిరుదు నటులకు రాదు. మరి ఆ బిరుదు నయన్‌ని వరించిందంటే.. తను అగ్రస్థానంలో ఉన్నట్టేకదా. దానికి తగ్గట్టే పారితోషికం విషయంలోనూ తోటి హీరోయిన్లకంటే ఎక్కువే డిమాండ్ చేస్తున్నారు నయనతార. ఇప్పుడిదంతా దేనికి? అంటే.. అంతటి స్టార్‌డమ్ ఉన్న నయనతార కెరీర్.. భయంకరమైన అవమానంతో మొదలయ్యిందట.

ఆ విషయాన్ని తానే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. 'హీరో పార్థీబన్ డైరెక్ట్ చేస్తున్న సినిమాతో నేను హీరోయిన్‌గా పరిచయం కావాల్సింది. ఆడిషన్ చేసి మరీ ఆయన నన్ను కథానాయికగా తీసుకున్నారు. అయితే.. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల టైమ్‌కి లొకేషన్‌లో ఉండలేకపోయాను. తొలిరోజే లేట్‌గా రావడంతో 'ఈ సినిమాకు నీతో పనిలేదు.. వెళ్లిపో..' అని ముఖంమీదే అనేశారు పార్థీబన్.


అందరిముందూ ఆయన అలా అనడంతో మనసు చివుక్కుమంది. క్షమించమని అడిగే ధైర్యం కూడా చేయలేకపోయా. తల దించుకొని వెనక్కి వెళ్లిపోయా.' అంటూ గత చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు నయనతార. ఆ తర్వాత హరి దర్శకత్వంలో శరత్‌కుమార్ హీరోగా రూపొందిన 'అయ్యా' చిత్రం ద్వారా నయన్ తమిళతెరకు పరిచయం అయిన సంగతి తెలిసిందే.

# కడుపుబ్బా నవ్వించే ప్రసాద్



పెళ్లి కాని ప్రసాద్'గా థియేటర్లలో వినోదాలు పంచేందుకు సిద్ధమవుతున్నారు సప్తగిరి. ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని అభిలాశ్ రెడ్డి గోపిడి తెరకెక్కించారు. కె.వై.బాబు, భాను ప్రకాశ్‌గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల సంయుక్తంగా నిర్మించారు. ప్రియాంక శర్మ కథానాయిక. ఈ సినిమా దిల్‌రాజు శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ ద్వారా ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హీరో సప్తగిరి మాట్లాడుతూ.. "మేమంతా 'పెళ్లి కాని ప్రసాద్' అనే ఓ పెద్ద పరీక్ష రాశాం. నా మనసాక్షిగా దీనికి వందశాతం మంచి మార్కులు వేసుకున్నా. ఇప్పుడు దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి మార్కులే పడతాయని ఆశిస్తున్నా. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రంలోని తారాగణమంతా చేసే హడావుడి తప్పకుండా అందర్నీ కడుపుబ్బా నవ్విస్తుంది. దర్శకుడు అభిలాశ్ దీన్ని ప్రతిఒక్కరూ గొప్పగా మాట్లాడుకునే సినిమాగా మలిచాడు. దిల్‌రాజు బ్యానర్‌లో ఈ చిత్రం విడుదలవడం మా అదృష్టం" అన్నారు. "ఈ చిత్ర కథ, కామెడీ చాలా బాగుంటాయి. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమిది" అన్నారు నిర్మాత కె.వై.బాబు. ఈ కార్యక్రమంలో అభిలాశ్ రెడ్డి, ప్రియాంక శర్మ, అన్నపూర్ణమ్మ, ప్రమోదిని తదితరులు పాల్గొన్నారు.

# వడోదర ఘోర రోడ్డు ప్రమాదం.. లా స్టూడెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన దేవర బ్యూటీ జాన్వీ కపూర్..!



గుజరాత్ వడోదరలో ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. కరేలిబాగ్ ప్రాంతంలో వేగంగా వచ్చిన కారు ఐదుగురిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. లా స్టూడెంట్ రక్షిత్ చౌరాసియా (20) అనే నిందితుడు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో కారును నడుపుతూ వచ్చి.. నియంత్రణ కోల్పోయి పాదచారులను ఢీకొట్టినట్లుగా ప్రత్యక్ష సాక్షులు ఆరోపించారు. ఈ ఘటనపై బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఘటనపై తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటన చాలా భయానకంగా ఉందని.. ఎవరైనా ఇలా ఎలా ప్రవర్తిస్తారంటూ మండిపడింది. ప్రమాదం బాధ కలిగించిందని.. సదరు వ్యక్తి తాగి ఉన్నా లేకపోయినా.. సహించలేమని స్పష్టం చేసింది. జాన్వీ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జాన్వీ వ్యాఖ్యలతో పలువురు ఏకీభవించారు.

ఈ ఘటనపై లా స్టూడెంట్ రక్షిత్ చౌరసి స్పందించాడు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో తాను మద్యం మత్తులో లేనని తెలిపాడు. గురువారం రాత్రి తాను నడుపుతున్న కారు ఆ స్కూటీ కంటే ముందుగా వెళ్తుందని.. తాను రైట్ సైడ్ తీసుకున్నానని.. అక్కడ రోడ్డుపై పెద్ద గుంత ఉందని.. కారు అదుపుతప్పి, పక్కనే ఉన్న స్కూటీని ఢీకొట్టిందని చెప్పారు. ఆ తర్వాత కార్ ఎయిర్ బ్యాగ్ ఓపెన్ అయ్యిందని.. తర్వాత ఏం జరిగిందని తనకు తెలియని.. ఘటన జరిగిన సమయంలో 50 కిలోమీటర్ల స్పీడ్‌లోనే వెళ్తుందని చెప్పారు. తాను మద్యం తాగలేదని.. హోలికా దహనం కార్యక్రమానికి వెళ్లివస్తుండగా ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రమాదంలో రక్షిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తాగి ఉన్నాడో.. లేదో తేల్చేందుకు వైద్య పరీక్షలు చేయించనున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com